ప్రజాశక్తి
మంగళవారం 13 జూన్ 2023
5
శ్రీ సత్యసాయి

పెనుకొండలో ర్యాలీని ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ కార్తీక్

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

కలెక్టర్ అరుణ్ బాబు

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్, అధికారులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జగనన్నకు చెబుదాం స్పందన గ్రీవెన్స్‌లకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం స్పందన గ్రీవెన్స్‌లో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 210 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్, డిఆర్‌ఒ కొండయ్య, ఆర్డీవో భాగ్యరేఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజనల్, మండల స్థాయి అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్‌పై ప్రత్యేక దష్టి సాధించి గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ లేకుండా ప్రతిరోజూ అధికారులు మానిటరింగ్ చేయాలన్నారు. గహ నిర్మాణాలు ఆయా మండలాల ప్రత్యేక అధికారులు తనిఖీ చేస్తూ పురోగతిపై చర్యలు తీసుకోవాలన్నారు. పురోగతి కనిపించకపోతే నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు గహ నిర్మాణాలపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆగస్టు నెలాఖరికి వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ భవన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. వైఎస్‌ఆర్ బీమా పథకం వందశాతం పూర్తి చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని వచ్చే శుక్రవారం నాటికి 80 శాతం పూర్తి కావాలని ఆదేశించారు. కౌమార దశ బాలికలు, గర్భవతులు, బాలింతల్లో అనేమియా నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిడిపిఒలు పీడీ ఆధ్వర్యంలో తగిన చర్యలు చేపట్టాలన్నారు.

పిల్లలందరినీ బడికి పంపాలి

చదివే వయసులో ఉన్న పిల్లలను బడికి పంపే కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్మిక, శిశుసంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీని కలెక్టరేట్ ఆవరణంలో కలెక్టర్ జెండా ఊపి ర్యాలీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదివే వయసు ఉన్న వారిని బడిలో ఉంచాలని ఇది సామాజిక బాధ్యతగా అందరూ గుర్తించాలన్నారు. విద్య ద్వారానే సాధికారిక సాధ్యమవుతుందన్నారు. పనికి ఉపయోగించకుండా చదివించాలని ఆ చైతన్యం ప్రజల్లో కలగాలన్నారు. అందరి కోసమే ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి పౌరుడు బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు కషి చేయాలన్నారు. బడి ఈడు పిల్లలను పని కోసం వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ నుంచి పట్టణంలో ప్రధాన రహదారుల నుంచి సత్తెమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ సూర్యనారాయణ, డీఎస్పీ వాసుదేవన్, ఐసిడిఎస్ సిబ్బంది, రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలిద్దాం

సబ్ కలెక్టర్ కార్తీక్

ప్రజాశక్తి -పెనుకొండ

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పెనుకొండ సబ్ కలెక్టర్ కె.కార్తీక్ పిలుపునిచ్చారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కార్మిక శాఖ సహాయ కమిషనర్ సత్యనారాయణ, ఐసిడిఎస్ సిడిపిఒ శాంతలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని ఆయన పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఏ రంగంలో బాల కార్మికులు పనిచేస్తున్నా గుర్తించి వారి వికాసానికి పాటుపడాలని కోరారు. రైల్వేస్టేషన్, బస్టాండ్, హోటల్స్, తదితర ప్రదేశాల్లో గుర్తించడానికి ఇప్పటికే ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని తెలిపారు. 14 ఏళ్ల లోపు బాల బాలికలు ఎట్టి పరిస్థితుల్లో బడి బయట ఉండడానికి వీల్లేదని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ స్వర్ణలత, కార్మిక శాఖ సిబ్బంది, పెనుకొండ, రొద్దం మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.సుజాతమ్మ, అలివేలమ్మ, అనురాధ, ఎర్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు తెలిపే కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీ, చైర్‌పర్సన్, తదితరులు

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే పివి. సిద్ధారెడ్డి, ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్

కదిరి టౌన్ : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని స్థానిక ఎమ్మెల్యే పివి. సిద్ధారెడ్డి పేర్కొన్నారు. కదిరి మున్సిపాలిటీ, రాజీవ్ గాంధీ నగర్ 6వ వార్డు లో అమీన్ నగర్‌లో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ నజీమున్నీసా సాదిక్‌తో పాటు వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూపురం : గతప్రభుత్వ పాలకులు పైపై పూతలతో అభివృద్ధి చేశామంటూ ప్రజలను మభ్య పెట్టారనిఅయితే తాము అభివృద్ధి చేసి చూపిస్తామని నియోజక వర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. సోమవారం పురపాలక సంఘంలోని 9వ వార్డు శ్రీకంఠపురంలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ డిఎన్ ఇంద్రజ, వైస్ ఛైర్మన్ జబివుల్లా, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, వార్డు ఇన్‌ఛార్జి నాగరాజు, కౌన్సిలర్లు అయూబ్, మల్లికార్జున, కిరోసిన్ బాబు, మల్లికార్జున గౌడ్, రోషన్ అలీ, ముస్తాక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మడకశిర రూరల్

మండల పరిధిలోని నీలకంఠాపురంలో సోమవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బళ్లారిలోని ఎల్వీ ప్రసాద్ ఆసుప త్రి సిబ్బంది, డాక్టర్లు, స్థానికులు, దాతలతో పాటు మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఎల్వీ ప్రసాద్ ఆర్గనైజేషన్ దాతల కషితో నీలకంఠాపురంలో కంటి ఆసుపత్రిని స్థాపించి ఏడాదిలోనే 3,250 మందికి కంటి పరీక్షలు చేయడంతో పాటు 120 మందికి ఆపరేషన్లు చేయించి కంటి చూపు ప్రసాదిం చిందన్నారు. అలాగే డాక్టర్ ఉషని అభినందించారు. ఆసుపత్రి కోసం 3 ఎకరాల భూమిని కేటాయించామని, 2025 నాటికి రూ. 6 కోట్లతో పెద్ద ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తామ న్నారు. అనంతరం ఆసుపత్రి కోసం రూ. కోటి విరాళం ఇచ్చిన తన అన్న, వదినలకు పాదాభివందనం చేశారు. అలాగే రూ. 25 లక్షలు విరాళం ఇచ్చిన ప్రశాంత్ నీళ్‌కు, దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

శిబిరంలో కంటి పరీక్షలు చేస్తున్న నిపుణులు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్యే తిప్పేస్వామి

ప్రజాశక్తి-అమరాపురం

ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని నిద్రగట్ట గ్రామంలో సోమవారం ఎంపిపి ఈరన్న ఆధ్వర్యం లో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీఎం జగన్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రజల ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు లలితమ్మ, కృష్ణమూర్తి, జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ నళిని రంగేగౌడ్, డైరెక్టర్ వీరక్యాతప్ప, గగన తనువీర్ గౌడ్, ఎంపిడిఒ మునిస్వామి, పంచాయతీ కార్యదర్శి నరేష్‌బాబు, ఎంపిటిసి జయరామ్, సింగిల్‌విండో అధ్యక్షులు చిక్కన్న, కో-ఆప్షన్ మెంబర్ రసూల్‌బాషా, వైసిపి నాయకులు శ్రీనివాసరెడ్డి, మంజునాథ్, బిడి నరసింహరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్దాం

రొళ్ల : మండల పరిధిలోని హెచ్‌టి.హళ్లి గ్రామంలో సోమవారం టిడిపి రాష్ట్ర బిసి ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర, హిందూపురం పార్లమెంట్ కుంచిటి వక్కలిగ సాధికార అధ్యక్షులు బిఎల్‌ఆర్ వీరక్యాతరాయ ఆధ్వర్యంలో బిసి పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికార కన్వీనర్ పాండురంగప్ప హాజరై మాట్లాడుతూ 50 రోజుల బిసి పోరుబాట కార్యక్రమంలో భాగంగా బిసి సెల్, సాధికార సమితి అధ్యక్షు లు, జిల్లా కన్వీనర్లు, స్టేట్, జిల్లా కమిటీ మెంబర్లు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టో, పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాల న్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు ప్రకటించిన పథకాలను విస్తతంగా ప్రజ ల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో తిమ్మేగౌడ్, రాజశేఖర్, రవి, రామన్న, జయరామప్ప, నారాయ ణప్ప, సన్న మారేగౌడ్, రాజన్న, దయానంద్, తిమ్మప్ప, శ్రీరంగప్ప, బండి కృష్ణమూర్తి, పులికుంట చంద్రశేఖరప్ప, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బిసి పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

ఆలయ కమ్యూనిటీ భవన నిర్మాణం పనుల పరిశీలన

రొళ్ల : మండల పరిధిలోని కాల్వేపల్లి గ్రామంలో వెలసిన రంగనాథస్వామి ఆలయ కమ్యూనిటీ భవన నిర్మాణం పనులను సోమవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలించారు. ఆయన వెంట మండల కన్వీనర్ దాసిరెడ్డి, సన్న తిమ్మప్ప, ఎంపిటిసి రాజన్న, మండల బిసి సెల్ అధ్యక్షుడు నాగరాజు, చిక్కన్న, రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఈరన్న, బాలకృష్ణ, రామకృష్ణ, భరత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణం పనులను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్‌గా మధుసూదన్ రెడ్డి

పుట్టపర్తి అర్బన్ : పుట్టపర్తి మున్సిపాలిటీ కమిషనర్‌గా కె.వి మధుసూదన్ రెడ్డి నిమతులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ వెంకటరామిరెడ్డి కర్నూలు జిల్లా డోన్ కు బదిలీ అయ్యారు. నూతన కమిషనర్ త్వరలోనే బాధ్యతలు తీసుకోనున్నారు.

ఎంపిడిఒగా నాగరాజురావు

సోమందేపల్లి : మండల అభివద్ధి అధికారి(ఎంపిడిఒ)గా సోమవారం నాగరాజురావు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వెంకటేశ్వరరావు అనారోగ్య రీత్యా సెలవులో వెళ్లడంతో ఇదే కార్యాలయంలో ఈఓఆర్‌డిగా పనిచేస్తున్న నాగరాజురావును తాత్కాలిక ఎంపిడి ఒగా నియమించారు. అనంతరం కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు నాగార్జున్‌రెడ్డి, ఆదినారాయణ, సావిత్రి, సిబ్బంది ఆయనను అభినందించారు.

గ్రామ సంఘాలకు భవనం కేటాయించాలి

రొళ్ల : గతంలో ఉన్న గ్రామ సంఘాల కార్యాలయాన్ని మహిళా సంఘాలకు కేటాయించాలని కోరుతూ సోమవారం గ్రామ సంఘాల సభ్యులు రెవెన్యూ, ఎంపిడిఒ కార్యాలయ అధికారులకు వినతి పత్రాలు అందించారు. 20 ఏళ్ల నుంచి గ్రామ సంఘాలకు కేటా యించిన కార్యాలయాన్ని రొళ్ల-2 గ్రామ సచివాలయంగా అధికారులు నామకరణం చేశారు. దీంతో గ్రామ సంఘాల సభ్యులకు కార్యాలయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందిగా ఉందని, కావున ఏదైనా భవనాన్ని గ్రామ సంఘాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామ సంఘాల సభ్యులు, యానిమేటర్లు పాల్గొన్నారు.

'నా అభ్యర్థిత్వం పరిశీలించండి'

పెద్దిరెడ్డికి డాక్టర్ సుదర్శన శర్మ వినతి

గోరంట్ల రూరల్ : రాబోయే సాధారణ ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గం నుంచి వైసిపి తరపున పోటీ చేయడానికి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన డాక్టర్ సుదర్శన శర్మ జిల్లా ఇన్‌ఛార్జి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి విన్నవించారు. ఈ మేరకు సోమవారం ఆయన తిరుపతిలో పెద్దిరెడ్డి నివాసంలో ఆయనను కలిసి తన బయోడేటాను సమర్పించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గంలో వైసిపి అభివృద్ధికి చాలా ఏళ్లుగా కృషి చేయడంతో పాటు బ్రాహ్మణ అధ్యయన కమిటీ మెంబర్‌గా తన వంతుగా సమాజ సేవ చేస్తున్నానని ఆయనకు వివరించినట్లు తెలిపారు.

పెద్దిరెడ్డిని కలిసిన డాక్టర్ సుదర్శన శర్మ

నూతన సచివాలయం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఇక్బాల్, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ

సచివాలయ భవనం ప్రారంభం

శిలాఫలకంలో పేరు లేదని వైస్ ఎంపిపి నిరసన

లేపాక్షి : మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో సోమవారం నూతన సచివాలయం భవనాన్ని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ప్రారంభించారు. అయితే శిలాఫలకంలో తన పేరు లేదని వైస్ ఎంపిపి అంజనరెడ్డి శిలాఫలకానికి అడ్డంగా నిల్చొని తన పేరు వేసిన తర్వాతనే ప్రారంభించాలని ఎమ్మెల్సీతో వాగ్వాదానికి దిగాడు. దీంతో అధికారులు జోక్యం చేసుకుని మీ పేరును చేర్చుతామని చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. అలాగే తమ గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని భైరపురం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేయడంతో ఎమ్మెల్సీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు నిరసన విరమించారు. కార్యక్రమంలో సర్పంచి వసుంధర, వైస్ ఎంపిపి నీలావతి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్లు పంపిణీ చేస్తున్న పరిటాల సునీత

'పరిటాల' ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లు వితరణ

కనగానపల్లి: పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియంలో మాజీ మంత్రి పరిటాల సునీత, యువ నేత పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ్ క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడం లో భాగంగా పరిటాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల, నియోజకవర్గ స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం ఆర్డీటీ స్టేడియంలో పోటీలు నిర్వహించారు. అలాగే పాల్గొన్న ప్రతి జట్టుకూ వారు క్రికెట్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో కనగానపల్లి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేళకు రాని అధికారులు.. ప్రజలకు తప్పని పడిగాపులు..

ప్రజాశక్తి-రొళ్ల

మండల అధికారులు హెడ్ క్వార్టర్‌లోనే నివాసం ఉండాలన్న నిబంధనను తుంగలో తొక్కారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అధికారులు విధులు నిర్వహించే చోటే నివాసం ఉండాలని జీఓ ఉన్నా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. రొళ్ల మండల పరిధిలోని రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖల అధికారులు హిందూపురం, మడకశిర, తదితర పట్టణాల్లో నివాసం ఉంటూ రోజూ 30 కి.మీకు పైగా దూరం నుంచి హెడ్ క్వార్టర్‌కు వచ్చి విధులకు హాజరవుతున్నారు. ఈ క్రమంలో చాలామంది అధికారులు వేళకు కార్యాలయానికి రాకపోవడంతో ప్రజలు కార్యాలయాలు వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కర్నాటక సరిహద్దు కావడంతో ప్రజలు ఎక్కువగా కన్నడ భాషకు ప్రాధాన్యం ఇస్తుండడంతో స్థానిక అధికారులకు భాషతోనూ కొంతవరకూ ఇబ్బందులు లేకపోలేదు. ఇకనైని ఉన్నతాధికా రులు స్పందించి మండల అధికారులు స్థానికంగా నివాసం ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు కన్నడ భాషపై అవగాహన ఉన్న అధికారులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

ఎమ్మెల్యే శంకరనారాయణకి వినతి

రొద్దం : స్థానిక జూనియర్ కళాశాలకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ప్రిన్సిపల్ విజయలక్ష్మి, కళాశాల సిబ్బంది ప్రసాద్, తదితరులు పెనుగొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే శంకరనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర ఆర్టీసీ డిపో అధికారులు రూట్ కూడా పరిశీలించారని, ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి కళాశాల వేళకు అనుగుణంగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు.

ఎమ్మెల్యే శంకరనారాయణ వినతి ఇస్తున్న ప్రిన్సిపల్ విజయలక్ష్మి

'ఉపాధి' కూలీలకు గడ్డపారలు పంపిణీ

లేపాక్షి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం అధికారులు మండల పరిధిలోని కంచిసముద్రం, లేపాక్షి, కొండూరు, సిరివరం పంచాయతీల్లోని ఉపాధి కూలీలకు 200 గడ్డ పారలు పంపిణీ చేశారు. సిపిఎం, వ్యవసాయ, కార్మిక సంఘం నాయకులు ప్రవీణ్‌కుమార్, రాజప్ప గత వారం రోజుల నుంచి ఉపాధి కూలీలకు పనిముట్లు పంపిణీ చేయాలని ఎంపీడీఓ, ఏపీఓలను కోరిన విషయం విదితమే. దీంతో స్పందించిన అధికారులు గడ్డపారలు పంపిణీ చేశారు.

ఇంటి పన్ను మినహాయించాలి

ఛైర్‌పర్సన్‌కు మాజీ సైనికోద్యోగులు వినతి

పెనుకొండ : ఇంటి పన్ను మినహాయింపు ఇవ్వాలని నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఉమర్ ఫరూక్‌కు సోమవారం విశ్రాంత సైనికోద్యోగులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో హౌస్ టాక్స్(ఇంటి పన్ను) మినహాయింపు ఇచ్చారని, ఇప్పుడు కూడా ఇవ్వాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఛైర్‌పర్సన్ కమిషనర్‌తో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగులు పెద్ద కుల్లాయిస్వామి, నారాయణస్వామి, నారాయణరెడ్డి, రామాంజనేయులు, నారాయణప్ప, చిన్న కుల్లాయిస్వామి, ఆంజనేయులు, భాస్కర్, రాజేశ్వరి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఉమర్ ఫరూక్‌కు వినతి పత్రం అందజేస్తున్న విశ్రాంత సైనికోద్యోగులు

విరాళం అందజేస్తున్న బత్తల వెంకటరమణ

జాతర నిర్వహణకు విరాళం

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలం బూరుగు పల్లి పంచాయతీలో జరిగే దేవరింట్ల పుణ్యదాని జాతర కార్యక్రమానికి వైసిపి నాయకులు డాక్టర్ బత్తల హరి ప్రసాద్ విరాళం అందజేశారు. ఈ మేరకు జాతర నిర్వాహకులకు రూ. 25వేలను తన తండ్రి, మాజీ సర్పంచ్ బత్తల వెంకట రమణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కదిరి టౌన్ అధ్యక్షులు బహద్దూర్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, బీసీ నాయకులు సంపంగి గోవర్ధన, మొటుకుపల్లి వైసిపి నాయకులు రవీంద్ర రెడ్డి, బూరుగు పల్లి గ్రామస్తులు ఆంజనేయులు, సుధాకర్, బాబు, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

'టిడిపితోనే బిసిల అభివృద్ధి '

బత్తలపల్లి : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీ కులాలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తామని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల తెలుగుదేశం పార్టీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సోమవారం మండలకేంద్రంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రవి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ నెట్టెం రమణ, మండల సదాశివ, శ్రీరాములు, బాలాంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.

పశువుల బీమా చేయించండి

తనకల్లు : మండల పరిధిలో ఉన్న పాడి రైతులు తమ పశువులకు పశుబీమా చేయించాలని పశువైద్యాధికారి హరినాథ్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుంచి పశువులకు పశుబీమా అనే పథకం ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. పాడిపశువులకైతే 30 వేల రూపాయలకు బీమా చేస్తే రైతు 400 రూపాయలు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎద్దుల కైతే 15 వేల రూపాయలకు బీమా చేస్తే 200 రూపాయలు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. పశువులు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు గండి వారిపల్లె పశువైద్యశాలలో సంప్రదించాలని కోరారు.

గాండ్లపెంట ఎంపీడీఓగా యాదవేంద్ర

గాండ్లపెంట : గాండ్లపెంట ఎంపిడిఓగా ఎస్. యాదవేంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, పాలకులకు, అధికారులకు అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందితో పాటు ఎంపీపీ జగన్మోహన్, వైసిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామైక్య సంఘానికి స్థలం కేటాయింపు

ఓబులదేవర చెరువు: మండల పరిధిలోని మహమ్మదాబాద్ క్రాస్ లో సర్వే నెంబర్ 70లోని ప్రభుత్వ భూమిలో 0.5 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. ఈ మేరకు తహశీల్దార్ శ్రీధర్ పట్టాను సోమవారం మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగేంద్ర, వీఆర్వోలు నరసింహులు, లోకేశ్వర, మహిళా మండలి గ్రామ సంఘం అధ్యక్షులు మంగమ్మ, సభ్యులు వరలక్ష్మి అరుణ, నరసమ్మ పాల్గొన్నారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ' పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం : టిడిపి

హిందూపురం : టిడిపి మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ' సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి నియోజక వర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. సోమవారం పట్టణంలోని ఎఎంఎన్ ఫంక్షన్ హాల్‌లో నియోజక వర్గ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజక వర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు, డాక్టర్ సురేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రజలకోసం ప్రకటించిన మహాశక్తి పథకం, రైతులకు అన్నదాత పథకం, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి తదితర పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం భవిష్యత్తు గ్యారంటీ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్, లేపాక్షి, కన్వీనర్లు అశ్వర్థ రెడ్డి, జయప్ప, రాష్ట్ర కార్యదర్శులు షఫీవుల్లా, అంజినప్ప, రామాంజినమ్మ, నాయకులు నాగరాజు, బేవనహళ్లి ఆనంద్, పరిమళ, అమర్నాథ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టు, పాడి రైతులను ఆదుకోవాలి

పట్టు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్ర వ్యాప్తంగా పట్టు, పాడి రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహక సబ్సిడీని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పట్టు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పట్టుగూళ్ల మార్కెట్‌లో జిల్లా పట్టు రైతుల సమావేశం జిల్లా ప్రదాన కార్యదర్శి బాల సుబ్బిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ధనాపురం వెంకటరామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు వ్యవసాయాన్ని వదిలి పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లి కూలి పని చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఉమ్మడి అనంత జిల్లాలో పట్టు రైతులకు సుమారు రూ.15కోట్లు ప్రోత్సాహక సబ్సిడీ విడుదల కావాల్సి ఉందన్నారు. దీనిని విడుదల చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా స్థానిక అధికారుల నుంచి రాష్ట్ర అధికారులతో పాటు మంత్రులను, ప్రభుత్వ సలహాదారులను కలిసి వివరించినప్పటికి ఇప్పటికి విడుదల చేయలేదన్నారు. జిల్లాలో పట్టు తర్వాత ప్రధన పంట వేరు శెనగ పంట అన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న వేరుశనగ నాణ్యతగా లేదన్నారు. దీంతో పాటు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ సైతం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ధర ఎక్కువ ఉండడంతో రైతులు కొనుగోలు చేయడానికి సుముఖంగా లేరన్నారు. ఇక పాడి రైతులకు లీటరు పాలుకు రూ.4 ప్రోత్సాహక ఇన్‌సెటీవ్ ఇస్తామని ప్రభుత్వం చెప్పి నాలుగు సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా విడుదల చేయలేదన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ఈనెల 19 నుంచి 23 వరకు ఆర్‌బికెల వద్ద ధర్నాలు, నిరసనలు చేపడుతామన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించక పోతే ఈ నెల 30న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జంగాలపల్లి పెద్దన్న, బడాసుబ్బిరెడ్డి, హరి, సిద్ధారెడ్డి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : మాజీమంత్రి పల్లె

ప్రజాశక్తి - ఓబుల దేవర చెరువు

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఐటిఐలో సోమవారం టిడిపి బూత్ ఇన్‌ఛార్జులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, మండల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు బచ్చల పుల్లయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా పల్లె మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు టిడిపికి ఎంతో కీలకమన్నారు. రాష్ట్రంలో సైకో పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో టిడిపికి పూర్వవైభవం తీసుకురావటానికి ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో ప్రజలే జగన్ ప్రభుత్వానికి సమాధి కడతారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్, బోయపల్లి శివారెడ్డి, నిజాం, మండోజి ఆరిఫ్ ఖాన్, షబ్బీర్‌బాషా, ఓబుల్ రెడ్డి, కంచి సురేష్, అంజినప్ప, పీట్ల సుధాకర్, సౌదీ నాగరాజు, అబ్బులు హుస్సేన్, వెంకటేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

డిగ్రీ కళాశాల భవనానికి నిధులు మంజూరయ్యేనా.?

ప్రజాశక్తి బుక్కపట్నం

మండల కేంద్రంలోని అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి నేటికీ నిధులు మంజూరు కాలేదని ఈ విద్యా సంవత్సరంలోనైనా నిధులు మంజూరైన అయ్యేనా అని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సామకోటి ఆదినారాయణ ప్రశ్నించారు. 2019లో నాలుగు ఎకరాల స్థలంలో మూడు కోట్ల రూపాయలతో డిగ్రీ కళాశాల పక్కా భవన నిర్మాణానికి పనులు ప్రారంభించారని చెప్పారు. ప్రస్తుతం ఈ భవనం మొండి గోడలకే పరిమితమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ కళాశాలకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రానికి సమీప దూరంలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిధులు మంజూరు చేసి కళాశాల భవనాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

అర్ధాంతరంగా ఆగిన భవన నిర్మాణం

చేనేత రిజర్వేషన్ చట్టం అమలులో పాలకులు విఫలం

కరపత్రాలను విడుదల చేస్తున్న చేనేత కార్మికసంఘాలనాయకులు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలుచేయడంలో పాలకులు విఫలం చెందారని ఏపీ చేనేత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలా రామాంజినేయులు, చేనేత కార్మికసంఘం తాలూకాకార్యదర్శి వెంకటనారాయణలు పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ఈనెల 19న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు సంబధించిన కరపత్రాలను సోమవారం వారు విడుదల చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగం తరువాత అన్ని వర్గాల ప్రజలు చేనేత వత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అలాంటి పరిశ్రమ నేడు తీవ్ర సం క్షోభంలోకి కూరుకుపోతుంటే ఎమ్మెల్యే, ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పరిశ్రమ నేడు వుందని దీంతో చేనేత కార్మికుడు భవన నిర్మాణకార్మికుడిగా, ఆటో డ్రైవర్గా మారుతున్నారన్నారు. చేనేత పరిరక్షణకు పాటుపడాల్సిన కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారన్నారు. రిజర్వేషన్ చట్టం గురించి ఎన్‌ఫోర్స్‌మెంట్, హ్యాండ్లూమ్ అధికారులు, కలెక్టర్ మాట్లాడలేకపోతున్నారన్నారు. చేనేత కార్మికులకు ముద్రపథకం కింద రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ఇళ్లు కట్టించాలని, బడ్జెట్లో రూ.వెయ్యికోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికసంఘం తాలూకా అధ్యక్షుడు వెంకటస్వామి, జాతీయ చేనేత ఐక్యవేదికసంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ చట్టా రవివర్తన్, నాయకులు క్రిష్ణమూర్తి, భుజంగ ఈశ్వర, ఖాదర్ బాషా, వెంకటరమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు పురస్కారాలు

ప్రజాశక్తి - కొత్తచెరువు

శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా 2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కింద పురస్కారాలు అందించనున్నట్లు ఇన్‌ఛార్జి డిఇఒ రంగస్వామి తెలిపారు. ఈ నెల 15వ తేదీ నియోజకవర్గస్థాయిలో, 17న జిల్లాస్థాయిలో 20న రాష్ట్రస్థాయిలో జరిగే ఈ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదును అందజేయనున్నారన్నారు. నియోజకవర్గ స్థాయిలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు రూ, 15 వేలు, రూ. 10వేలు, రూ. 5వేలు అలాగే ఇంటర్మీడియట్‌లో నియోజకవర్గస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఒక్కొక్క గ్రూపులో ఒకరికి 15 వేల రూపాయలు అందజేయనున్నామని అన్నారు. అలాగే జిల్లా స్థాయిలో పదవ తరగతిలో మొదటి బహుమతి 50వేల రూపాయలు రెండవ బహుమతి 30వేల రూపాయలు, మూడవ బహుమతి 15వేల రూపాయలు, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన ఒక్కొక్క గ్రూపులో ఒకరికి 50వేల రూపాయలు అందజేయనున్నామని చెప్పారు. వీటితోపాటు మెడల్, మెమొంటో అందజేస్తారన్నారు.

ఆర్టీసీలో ఆదర్శ ఉద్యోగులకు నగదు అందజేత

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఆర్టీసీలో గత మే నెలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు నగదు పురస్కారాలతో సత్కరించారు. ఈ మేరకు స్థానికడిపో మేనేజరు ఇనయతుల్లా ఆధ్వర్యంలో ఈ పురస్కారాలను సోమవారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ ఉద్యోగులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. తమకు ఇచ్చిన సర్వీసు టార్గెట్ కంటే ఎక్కువ ఆదాయం తెచ్చి సంస్థ అభివృద్ధికి కృషిచేసిన కండక్టర్లు నాగార్జునకు 500 రూపాయలు, అమీనాబీకి 400 రూపాయలు, జనార్దన్ కు 300 రూపాయలు అందజేశారు. ఎక్కువ ఈపీకే తెచ్చిన డ్రైవర్లు నజీర్, సిఎస్ఎన్. రావు, శ్రీనివాసులుకు ఒక్కొక్కరికి 100 రూపాయలు ప్రకారం పంపిణీ చేసి సత్కరించారు. డీజిల్ పొదుపు చేసిన డ్రైవర్ సిద్దయ్యకు 500 రూపాయలు, నరసింహులు 300 రూపాయలు, అలాగే కార్యాలయ సిబ్బంది రమణప్ప సహాయకులు మాదన్నలకు సముచిత రీతిలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఐ పెద్దన్న, ఎఎమ్ఎఫ్ ఎస్‌బి. నాయక్, సిబ్బంది శోభారాణి, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బత్తలపల్లి : మండల పరిధిలోని వెంకటగారి పల్లి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. వెంకటగారిపల్లికి చెందిన గిరెప్ప (45) రాళ్ల కొడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గిరెప్ప ఆదివారం పనులకు వెళ్లి తిరిగి ద్విచక్రవాహనంలో వస్తుండగా రాత్రి 10 గంటల సమయంలో గ్రామ సమీపంలో అతని ద్విచక్రవాహనానికి కుక్క అడ్డువచ్చింది. దానిని తప్పించే ప్రయత్నంలో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గిరెప్పను ఆర్డీటి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. మృతునికి భార్య వరలక్ష్మీతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. నెల రోజుల క్రితమే కుమార్తెకు వివాహం జరిపించాడు. సమాచారం తెలుసుకున్న ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు ముత్తులూరు హరి, శ్రీనివాసులు, బోయపాటి సూరీ, డీలర్, ఆడెప్ప, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం ధ్వంసం

చిలమత్తూరు : మండల పరిధిలో 19 అక్రమ మద్యం కేసులలో పట్టుబడిన మద్యం బాటిళ్లు, ప్యాకెట్లను కనుమ సమీపంలోని పాత రోడ్‌లో సోమవారం ధ్వసం చేశారు. రూ. 6.94 లక్షల విలువచేసే 1735 లీటర్ల మద్యం బాటిళ్లను ట్రాక్టర్ సాయంతో ధ్వంసం చేశారు.పది కేసులలో పట్టుబడిన 35 విలువచేసే గుట్కాపాకెట్లకు నిప్పు పెట్టి ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్ఐలు స్వర్ణలత, పోతులయ్య, చిలమత్తూరు ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద మృతునికి నివాళి

బత్తలపల్లి : మండలంలోని పోట్లమర్రి గ్రామంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తరికి రామకృష్ణ మృతదేహానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. రామకృష్ణ మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సోమవారం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే మృతునికి నివాళులర్పించారు. మృతుడి కుమారులు హరీష్ కుమార్, మనోహర్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, నాయకులు కాశప్ప, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

చిలమత్తూరు : కల్లు దుకాణదారులు కల్తీకల్లు అమ్మకాలు చేపట్టి నిబందనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సెబ్ ఇన్స్‌పెక్టర్ స్వర్ణలత హెచ్చరించారు. ఈ మేరకు చిలమత్తూరు పోలీస్ స్టేషన్ లో సోమవారం కల్లు దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ కల్లు దుకాణదారులు నిబందనల మేరకు దుకాణానికి అనుమతి ఇచ్చిన హద్దులలోనే అమ్మకాలు చేపట్టాలన్నారు.కల్తీ కల్లు అమ్మకాలు జరిపినట్లు రుజువైన శాశ్వితంగా అనుమతి రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్ఐ పోతులయ్య, చిలమత్తూరు ఎస్ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై నిర్లక్ష్యం తగదు

పుట్టపర్తి రూరల్: స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి లోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలువురు ప్రజలు తమ సమస్యలను ఆర్జీల రూపంలో అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ 59 పిటీషన్లు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లో స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. వారి ముందే సంబంధిత స్టేషన్ అధికారికి ఫోన్ చేసి సమస్యను త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో ఎక్కువగా రస్తావివాదాలు, కుటుంబ కలహాలు, అదనపు కట్నం కోసం భర్త/అత్తారింటి వేధింపులు, ఉద్యోగ మోసాలు, భూవివాదాలు, ఆర్థికమోసాలు, సైబర్ నేరాలు, సంబంధిత సమస్యలతో ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. పోలీసు పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ఎస్పీ సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులకు ఫోన్ లో ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ విష్ణు, దిశ సిఐ యశేంద్ర, లీగల్ అడ్వైజర్ సాయి నాథ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పటిష్ట బందోబస్తు : డీఎస్పీ

ఓబులదేవరచెరువు : అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద నిఘా పెంచాలని డీఎస్పీ వాసుదేవన్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. మండలంలో శాంతిభద్రతలపై ఎస్ఐ గోపీని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ ఓబులదేవరచెరువు పోలీస్ స్టేషన్, వాటి పరిధిలో ఉన్న అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద నిఘా పెంచాలన్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలో విద్యాభివృద్ధికి పెద్దపీట

జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీలో నాయకులు, అధికారులు

విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం పట్టణంలోని బీఎస్ఆర్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన జగనన్న విద్యాకానుక కిట్లను ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మీ సోమవారం పంపిణీచేశారు. పట్టణంలో అన్ని ప్రభుత్వపాఠశాలలో ఛైర్‌పర్సన్‌తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందనివీటిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఆర్ బాలుర, బాలికల ఉన్నతపాఠశాల హెచ్ఎంలు ఉమాపతి, రాంప్రసాద్, కౌన్సిలర్లు కేతాలోకేశ్, నీలూరి వెంకటరాముడు, పాఠశాల కమిటీ ఛైర్మన్ జైముతకరమణ, ఉపాధ్యాయులు రామకృష్ణనాయర్ పాల్గొన్నారు. అదేవిధంగా సుందరయ్య నగర్ గణేష్ మున్సిపల్ పాఠశాలలో కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత బాల్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు విద్యా కానుక కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ రెడ్డి, పాఠశాల ఛైర్మన్, ఉపాధ్యాయులు రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా 9వ వార్డు చిన్నూరు స్కూల్ నందు వార్డు కౌన్సిలర్, మాజీ వైస్ ఛైర్మన్ మాసపల్లి సాయికుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్, హెచ్ఎం రామాంజనేయులు పాల్గొన్నారు

కదిరి అర్బన్ : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక వేమన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి పేద విద్యార్థి కార్పొరేట్ స్థాయి విద్యను అభ్యసించే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జగనన్న విద్యా కానుకను పాఠశాల ప్రారంభ రోజునే అందజేస్తున్నామన్నారు. డిజిటల్ విద్యను అభ్యసించే విధంగా 8వ తరగతి చదివే విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి జగనన్న కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి వద్ద గల ప్రభుత్వ మోడల్ పాఠశాలలో ఎంపీపీ రమణారెడ్డి చేతుల మీదుగా జగనన్న విద్యా కానుక కిట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి, ఆదిమూర్తి, శంకర నాయుడు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచి నాగలక్ష్మి రాజు, జెడ్పీటీసీ శ్రీలత గోవర్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, కృష్ణాపురం పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఇఒ గోపాల్ నాయక్, ఎపిఎం నాగమణి, సర్పంచి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఓబులదేవర చెరువు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జగన్న విద్యాకానుక కిట్లను సోమవారం పంపిణీ చేశారు. ఎంపిపి పర్వీన్ భాను, జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, సర్పంచి గోవిందు చేతుల మీదుగా విద్యాకానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మైనార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల షామీర్ భాష, నాయకులు లక్ష్మిరెడ్డి, రాజు నాయుడు, జయచంద్ర నాయుడు, హెచ్ఎం శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పట్టణంలోని జడ్పీ బాలికల జూనియర్ కళాశాలలలో సోమవారం ఎమ్మెల్యే శంకర నారాయణ విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు 10 వస్తువులతో కూడిన కిట్లు పంపిణీ చేశామన్నారు. జగన్ ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలుచేస్తున్న విద్యా దీవెన, అమ్మఒడి, విద్యా కానుక, గోరుముద్ద, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, తదితర పథకాలను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లేపాక్షి : స్థానిక ఓరియంటల్ పాఠశాలలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ నాగరాజు నాయక్, ఎంపీడీఓ నరసింహానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల : విద్యార్థులు ఉన్నత చదువులు చదివి లక్ష్యం చేరుకోవాలని ఎంఈఓ గోపాల్ నాయక్ సూచించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఎంఈఓ 520 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి విద్యార్థి చక్కగా చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఊరికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 6,300 మంది విద్యార్థులకు విద్యా కానుక కిట్లు పంపిణీ చేస్తామన్నారు. ఎంపిపి ప్రమీలమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లల్లో కార్పొరేట్‌కు దీటుగా విద్యనందించడానికి సీఎం జగన్ నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి నాగభూషణ్‌రెడ్డి, ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

రొళ్ల : మండల పరిధిలోని ఎం.రాయపురం జడ్పీ హైస్కూల్‌లో సర్పంచి నరసింహప్ప విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేసిందని, విద్యార్థులు చదువును ఆయుధం గా చేసుకొని ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వజీర్, పాఠ శాల కమిటీ ఛైర్మన్ లింగమ్మ బసవరాజ్, హెచ్ఎం టోపీ సాబ్, ఉపాధ్యాయులు షబ్బీర్, అలీ ఖాన్, వేణుగోపాల్, గంగాదేవి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్: విద్యార్థుల ఉన్నత భవిష్యత్తే లక్ష్యంగా సీఎం జగన్ పని చేస్తున్నారని జడ్పిటిసి పాలెం జయరాం నాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పులేరు ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. అనంతరం పంచాయతీ, సచి వాలయాన్ని సందర్శించి రికార్డును పరిశీలించారు. సిబ్బంది సకాలంలో విధులకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సర్పంచి ప్రభాకర్‌రావు, సచివాలయ సిబ్బంది, హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రొద్దం : మండల పరిధిలోని కంబాలపల్లి, పెద్దగువ్వలపల్లి, సానిపల్లి, తదితర పాఠశాలల్లో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. అందులో 3 జతల యూనిఫాం(క్లాత్), జత బూట్లు, 2 జతల సాక్సులు, ఒక సెట్ పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకా లు, స్కూల్ బ్యాగ్ ఉంటాయన్నారు. యూనిఫాం కుట్టించుకునేందుకు తల్లుల బ్యాంకు ఖాతా లోని నేరుగా డబ్బులు జమ చేస్తారన్నారు. అలాగే నాడు-నేడు ద్వారా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను తీర్చిదిద్దడమే కాకుండా గోరుముద్ద పథకం ద్వారా పౌష్టికాహా రం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచిలు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యా యులు, సిబ్బంది స్కూల్ కమిటీ ఛైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో జింక మృతి

హిందూపురం : హిందూపురం రూరల్ మండలం మలగూరుకు వెళ్లే దారిలో జింక సోమవారం మృతిచెందింది. గుర్తుతెలియని వాహనం ఢీకొని జింక మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ సంఘటనపై అటవీ శాఖ అధికారులకు తెలిపి, ఆ జింకను ఖననం చేశారు.

27 నుంచి బ్రహ్మోత్సవాలు

హిందూపురం : పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు 27 నుంచి జూలై ఒకటవ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు మద్దన జయరాములు, అధ్యక్షులు పల్లా లక్ష్మీకుమార్ తెలిపారు. ఆలయ అభివద్ధి కమిటీ వారు ముద్రించిన బ్రహ్మ రథోత్సవ గోడపత్రికలను సోమవారం ఆలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చింతా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P.16/2022 O.S.64/2008

Between:

ఆర్.చంద్రశేఖర్ ...డిక్రీదారు

And

యస్.గాయత్రమ్మ ఉరుఫ్ గాయత్రి మరియు ఇతరులు ...జడ్జిమెంట్ డెటార్సు

To,

04.పుష్ప W/o బి.గణేష్ కుమార్, D.No.1-236-9B, First Floor, లక్ష్మీనిలయం, వజ్రాలపేట, పెనుకొండ, శ్రీసత్యసాయి జిల్లా.

05.లలిత D/o లేట్ ఎస్.రామచంద్రారెడ్డి, Ex.MP, D.No.9-236-9B, Down Floor, లక్ష్మీనిలయం, వజ్రాలపేట, పెనుకొండ, శ్రీసత్యసాయి జిల్లా.

నోటీసు

ఇందుమూలముగా పై అమలు అర్జీలోని 4 మరియు 5వ ప్రతివాదులు ఐన మీకు తెలుపునది ఏమనగా పై అమలు అర్జీలోని డిక్రీదారు మీపై అమలు అర్జీదాఖలు చేసినాడని, సదరు అమలు అర్జీనందు మీకు రూలు 22 నోటీసు జారీ కావాలసియున్నది. కావున మీరు 17-06-2023 వ తేదిన పై కోర్టువారి ఎదుట ఉ॥ 10.00 గం॥లకు ఖుద్దన గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణల తెలుపుకొనవలసినది అనియు, లేని పక్షములో పై అమలు అర్జీ మీ పరోక్షము నందు తీర్మానించబడుననియు యిందుమూలముగా తెలుపడమైనది.

(కోర్టువారి ఆదేశాల మేరకు)

సి.ఆర్. నాగార్జున
డిక్రీదారుడు వకీలు, పెనుకొండ.